# 6th Round of India-Argentina Foreign Office Consultations

November 24, 2021

## భారత్-అర్జెంటీనా 6వ విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు

నవంబర్ 24, 2021

1. భారత్ మరియు అర్జెంటీనా మధ్య 6వ విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు 2021 నవంబర్ 24న జరిగాయి. భారతీయ ప్రతినిధి బృందానికి సెక్రటరీ (తూర్పు) Ms. రివా గంగూలీ దాస్ నేతృత్వం వహించగా, అర్జెంటీనా ప్రతినిధి బృందానికి డిప్యూటీ విదేశాంగ మంత్రి శ్రీ పాబ్లో టెటామాంటీ సారథ్యం వహించారు.

2. 2019 నాటి వ్యూహాత్మక భాగస్వామ్యంతో జోరందుకున్న, భారత్ మరియు అర్జెంటీనాల మధ్య బహుముఖ సంబంధాలను ఇరు పక్షాలు సమీక్షించాయి. రక్షణ, అంతరిక్షం, అణు ఇంధనం, ఖనిజాలు, ఇంధనం (సాంప్రదాయ మరియు పునరుత్పాదక), చమురు-గ్యాస్, ఆరోగ్యం-ఔషధాలు, వ్యవసాయం, ఆయుర్వేదం, అభివృద్ధి భాగస్వామ్యం, సైన్స్ & టెక్నాలజీతో సహా పరస్పర ప్రయోజనం గల అనేక రంగాల్లో ప్రస్తుత ద్వైపాక్షిక సహకారాన్ని విస్తృతం చేసుకోవాలన్న తమ నిర్ణయాన్ని ఇరు పక్షాలు పునరుద్ఘాటించాయి. వాణిజ్యం మరియు పెట్టుబడులను బలోపేతం చేయడం, వ్యవసాయంతో పాటు ఔషధ రంగంలో మరిన్ని ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలు కల్పించడం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో సహకారం అలాగే ప్రజా సంబంధాలను విస్తృతం చేసుకోవడానికి గల చర్యలను ఇరు పక్షాలు గుర్తించాయి.

3. కోవిడ్ సమయంలో తమ పరస్పర సహాయాన్ని ఇరు దేశాలు గుర్తు చేసుకున్నాయి అలాగే మహమ్మారిపై తమ పోరు ఇంకా మహమ్మారి తదనంతర రికవరీ విషయంలో పరస్పర సహకారాన్ని కొనసాగించడానికి తీసుకున్న తమ ఉమ్మడి నిర్ణయాన్ని పునరుద్ఘాటించాయి.

4. వివిధ ప్రాంతీయ మరియు ప్రపంచ సమస్యలపై ఇరు పక్షాలు తమ అభిప్రాయాలను పంచుకున్నాయి అలాగే బహుళపక్ష వేదికల్లో ప్రస్తుత సహకారాన్ని బలోపేతం చేసుకోవడానికి అంగీకరించాయి.

5. ఈ సంప్రదింపులు స్నేహపూర్వక, హృదయపూర్వక మరియు సుహృద్భావ వాతావరణంలో జరిగాయి. తదుపరి విడత సంప్రదింపులను పరస్పరం అనుకూలమైన తేదీలో బ్యూనస్ ఎయిర్స్‌లో నిర్వహించేందుకు అంగీకారం కుదిరింది.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 24, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.